**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.రామలింగేశ్వర రావు సివిల్ రివిజన్ పిటిషన్**

**నెం.77 మరియు 117/2015**

**ఉమ్మడి ఉత్తర్వు:**

ప్రాజ్ఞులైన పిటిషనరు తరపు న్యాయవాది మరియు ప్రతివాది తరపు న్యాయవాది వాదనలు విినినాము. ఒకే వ్యాజ్య కారణమైనందున రెండు రివిజన్ పిటిషన్లను ఒకే ఉత్తర్వు ద్వారా పరిష్కరించబడినవి.

2. XVII అదనపు సీనియర్ సివిల్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు హైదరాబాదులో ఓ.ఎస్.నెం.1278/2012లోని ప్రతివాది ప్రస్తుత పిటిషనరు.ప్రస్తుత ప్రతివాదులు, హైదరాబాద్, కార్వాన్, సబ్జీమండిలో ఉన్న, 314 చదరపు అడుగులు విస్తీర్ణము గల నెం.13-04-407, ఇంటిని స్వాధీనం చేసుకోవటానికి ఇక్కడ ప్రతివాదులు ఈ దావాను దాఖలు చేశారు.కేసు 02-12-2014కి దావా వేయబడినది, కానీ రూ.50/- చెల్లింపుపై పిటిషనరు యొక్క సాక్ష్యము కొరకు 05-12-2014న ను వాయిదా వేయబడినది.పిటిషనరు ఖర్చులు చెల్లించనందువలన, తేదీ. 05-12-2014 నాటి ఉత్తర్వు ద్వారా విచారణ కోర్టు పిటిషనరు సాక్ష్యమును కోల్పోవునట్లు చేసినది తేదీ.05-12-2014 జప్తు ఉత్తర్వును రద్దు చేయుట ద్వారా, తన సాక్ష్యమును తిరిగి ప్రారంభించుట కొరకు పిటిషనరు ఐ.ఎ.నెం.1078/2014 ను వేసెను మరియు ఆ దరఖాస్తును, 17-12-2014 నాటికి తన మరియు తన సాక్ష్యుల ముఖ్య ప్రమాణ పత్రములను పిటిషనరు దాఖలు చేయు రూ.200/-లు ఖర్చు చెల్లింపు షరతులపై, అనుకులముగా స్వీకరించబడినదితేదీ.17-12-2014 నాటికి పిటిషనరు రూ.200/- ఖర్చులు చెల్లించినప్పటికీ తన యొక్క మరియు తన సాక్ష్యుల యొక్క ముఖ్య ప్రమాణ పత్రములను, దాఖలు చేయలేదు, కానీ చీఫ్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు, హైదరాబాదుకు ప్రొసీడింగుల బదిలీ కోరుతూ దరఖాస్తు వేసిన కారణము పై వాయిదా కొరకు దరఖాస్తు వేసెను. ఈ పరిస్థితులలో, తేదీ. 23-12-2014 షరతులతో కూడిన ఉత్తర్వును పిటిషనరు అనుసరించనందున, 23-12-2014 న దరఖాస్తు కొట్టివేయబడినది. ఆ క్రమములో, దావా వాయిదాను కోరుతూ పిటిషనరు ఐ.ఏ.నెం.1105/2014 ను దాఖలు చేసెను. అది కూడా, 23-12-2014 ఉత్తర్వు ద్వారా కొట్టివేయబడినది.23-12-2014 నాటి ఐ.ఎ.నెం.1078/14 మరియు ఐ.ఎ.నెం.1105/2014ల యొక్క కొట్టివేయబడిన ఉత్తర్వును సవాలు చేస్తూ సి.ఆర్.పి. నెంబరు.77 మరియు 117/2015లు దాఖలు చేయబడినవి.

3. విచారణ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు దృష్ట్యా, మరియు ఇంకా సమయం వృధాను నివారించుటకు, ప్రతివాదుల యొక్క ప్రాజ్ఞులు న్యాయవాది, న్యాయం గానే పిటిషనరు ఆదేశమును అనుసరించుటకు కాల పరిమితిని నిర్ణయించుచూ ప్రస్తుత సివిల్ రివిజన్ పిటిషన్లను పరిష్కరించుటకు అంగీకరించెను.

4. ఈ పరిస్థితులలో, ఈ ఉత్తర్వు ప్రతి అందిన 15 రోజుల కాలం లోపున, ప్రతివాదులు/దావాలో ప్రతివాదులుకు, రూ.1000/-లు మొత్తమును పిటిషనరు చెల్లించుట మరియు ఈ ఉత్తర్వు ప్రతి అందిన తేది నుండి మూడు నెలలు లోపున తన వైపు సాక్ష్యమును కూడా పూర్తిచేయు షరతు పై ఈ రెండు సివిల్ రివిజన్ పిటిషన్లు అనుకూలముగా పరిష్కరించబడినది. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.ఏమైనా, ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నట్లైతే అవి ముగించబడతాయి.

**A. రామలింగేశ్వర్ రావు, న్యాయమూర్తి**

**తేదీ: 02.11.2015టి**

**జేఎంఆర్**